

దైవదర్శనం చేసుకున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్



ఛే నెంబర్ చౌరస్తాలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



దైవదర్శనం చేసుకున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ దంపతులు



చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ముఖ్యమంత్రి టి. అంజయ్య మనువడు అభిషేక్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు

శ్రీవారి దర్శనం.. పోటెత్తిన భక్తజనం

ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవం

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో దేవాలయం ద్వారాలు తెరుచుకోవడంతో భక్తులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరణలు చేశారు. చలిని సైతం లెక్కచేయకుండా తెల్లవారుజామున 3గంటలకే ఆలయం వద్ద భక్తులు బారులు తీరి ఉండటం విశేషం. అంతకుముందు ఆలయ వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సుప్రభాతసేవలో స్వామివారికి కైంకర్యాలు, నిత్యారాధన, పాలభిషేకం, బంగారు పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచరాత్రాగమ శాస్త్ర ప్రకారంగా వైకుంఠ ద్వార దర్శనం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి. శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమీషనర్ కె. రామాంజనేయులు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం వచ్చే భక్తులకు మంచినీటి వసతి ఏర్పాట్లు చేశారు.

పోలీసుల పకడ్బందీ ఏర్పాట్లు...

చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వద్ద ప్రారంభమైన క్యూలైన్ ఆర్టీసి క్రాస్‌రోడ్ వరకు బారులు తీరి ఉండడం విశేషం. దీంతో చిక్కడపల్లి మెయిన్‌రోడ్ వద్ద ట్రాఫిక్‌కు కొంత మేరకు అంతరాయం ఏర్పడకుండా ట్రాఫిక్ సీఐ నామానాయక్ నేతృత్వంలో చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఆలయ పరిసరప్రాంతాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చిక్కడపల్లి సీఐ ఎస్ సంజయ్ కుమార్ పర్యవేక్షణలో డీఐ పిడమర్తి నరేష్, ఎస్‌ఐలు కిరణ్ కుమార్, సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, కె. వెంకట్రమణ, నాగరాజు, సందీప్‌రెడ్డి తదితరులు భారీ బందోబస్తు నిర్వహించారు.

పలువురు వీఐపీల దర్శనం...

రాజసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, రాంనగర్ కార్పొరేటర్ కె. రవిచారి, బీజేఎం మాజీ అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెన్ శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్, అంజియాదవ్ తదితర ప్రముఖులు దైవ దర్శనం చేసుకున్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

అంబర్‌పేట: వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. సోమవారం నియోజకవర్గంలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. పలువురు ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

కవాడిగూడలో...

కవాడిగూడ: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం కవాడిగూడ డివిజన్ దోమలగూడ హనుమాన్ దేవాలయంలో బీజేపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు సంజయ్‌కుమార్, ఆలయ చైర్మన్ గొల్లగడ్డ రాజశేఖర్‌గౌడ్, టీఆర్‌ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆర్ రాంచందర్ పాల్గొన్నారు.

కవాడిగూడ: వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం దోమలగూడ హనుమాన్ దేవాలయంలో కార్పొరేటర్ జి. రచనశ్రీ ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేష్, ఆలయ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, వివిధ పార్టీల నేతలు రాంచందర్, వేణు, సంతోష్ పాల్గొన్నారు.



అహోబిల మఠంలో వైకుంఠ ఏకాదశి పూజల్లో కార్పొరేటర్ పద్మ వెంకట్‌రెడ్డి

న్యూనల్లకుంటలో..

నల్లకుంట: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం న్యూనల్లకుంటలో శ్రీ సీతారామాంజనేయ సరస్వతి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామి, రాధా కృష్ణులకు ఏకాంత పూజలు నిర్వహించారు. అలాగే సీతారాముల ఉత్సవ విగ్రహాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. గరుడ వాహనంపై నల్లకుంట పుర వీధుల్లో ఊరేగుతూ వచ్చిన సీతారాముల ఉత్సహ విగ్రహాలను దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు.



గరుడ వాహనంపై వచ్చిన సీతారామచంద్ర స్వాములను దర్శించుకుంటున్న భక్తులు



స్వామివారిని దర్శించుకున్న మాజీ సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు అంజన్‌కుమార్ యాదవ్



స్వామివారిని దర్శించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్



ఛే నెంబర్ చౌరస్తాలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్



స్వామివారిని దర్శించుకున్న స్థానిక నాయకులు

క్లుప్తంగా

లిటరసీ హౌజ్‌లో దరఖాస్తుల ఆహ్వానం

నల్లకుంట: ఓయూ రోడ్డులో గల దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) లిటరసీ హౌజ్‌లో గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్టిఫికేట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. టైలరింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, మెహిందీ డిజైనింగ్, హెయిర్ స్టైల్, సీ లాంగ్వేజ్, స్పోకెన్ ఇంగ్లీషు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తదితర షార్ట్ టర్మ్ కోర్సుల్లో శిక్షణ ఉంటుందని డీడీఎంఎస్ లిటరసీ హౌజ్ కార్యదర్శి బి. నాగలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 24 చివరి తేది అని చెప్పారు. 84980 80599/70134 57432/040-27098406 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముఠా గోపాల్



చిక్కడపల్లి: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ భక్తులకు పంపిణీ చేశారు. మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరూ అవాటుచేసుకోవాలన్నారు. ఆలయ చైర్మన్ మురళీ ప్రసాద్, ఈవో దేవానాథం పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



కాచిగూడ: తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని సోమవారం ముదిరాజ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లం దుర్గం సురేష్, పోట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఉప్పల పాండు ముదిరాజ్‌కు నివాళులర్పించారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు



కాచిగూడ: మోతిమార్కెట్‌లో డ్రైనేజీ పైపులైన్ మ్యాన్‌హోల్ కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ వెంటనే స్పందించి జలమండలి బర్కత్‌పుర ఏఈ గాజుల భావనతో కలిసి సమస్యను వివరించారు. సిబ్బంది కుంగిపోయిన మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయించారు. బీజేపీ నేతలు కన్నె రమేష్ యాదవ్, మహేష్, చందు, బి.భీంరాజ్ పాల్గొన్నారు.

22న శ్రీ వీరభద్ర స్వామి కల్యాణ మహోత్సవం



సమావేశంలో పాల్గొన్న పాటూరి హనుమంతరావు, మేక దామోదర్‌రెడ్డి

కాచిగూడ: శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన కాచిగూడలో శ్రీ వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి కాసుల వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం కాచిగూడలో కళ్యాణ మహోత్సవ ఏర్పాట్ల సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హనుమంతరావు సారీ హౌస్ వ్యవస్థాపకులు పాటూరి హనుమంతరావు, కురవి వీరభద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మేక దామోదర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ ఎస్‌ఆర్‌టి కాలనీలోని శ్రీ పోచమ్మ, ఉప్పలమ్మ దేవాలయం ఆవరణలో బీజేపీ నాయకులు, గురుస్వాములు భరత్ మురళి, సంతోష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా శ్రీ అయ్యప్ప మహాపడిపూజ నిర్వాహించారు. ఈ పూజలో స్థానిక కార్పొరేటర్ ఏ.పావనివినయ్‌కుమార్ బీజేపీ యువనేత వినయ్ పాల్గొన్నారు. అనంతరం పావనివినయ్, వినయ్ ఆధ్వర్యంలో స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న బిజ్జి శత్రు

ముషీరాబాద్: సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ శాంతియుత నిరసన కార్యక్రమానికి పిలుపునిస్తే తెలంగాణ ప్రభుత్వం నిరసనకు అనుమతి ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని ఆలిండియా కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ జాతీయ కార్యదర్శి బిజ్జి శత్రు విమర్శించారు. ముషీరాబాద్‌కు చెందిన ఆలిండియా కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ జాతీయ కార్యదర్శి బిజ్జి శత్రును ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు రావల్సిన నిధులను దారిమళ్లించి సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధిని విస్మరిస్తున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు పూనుకుంటే ప్రభుత్వం అడ్డుకుంటుందని మండిపడ్డారు.

ఐపీఎంలో ఉద్యోగ ఖాళీల భర్తీకి కృషి



ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీలను అభినందిస్తున్న టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ నాయకులు

కాచిగూడ: ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి తన వంతు కృషి చేస్తానని ఐపీఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీల అన్నారు. టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఐఎంపీ యూనిట్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్‌రావు సోమవారం ఐపిఎం డైరెక్టర్ శివలీలను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ యాకేందర్ రెడ్డి, ప్రదీప్, ప్రశాంత్, భారతి, లలిత, పద్మ, సబిత, విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

25న బీఎల్‌ఎఫ్ ఆవిర్భావ సదస్సు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఎల్‌ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఈ నెల 25వ తేదీన బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బీఎల్‌ఎఫ్ ఆవిర్భావ సదస్సును నిర్ణయిస్తున్నట్లు బీఎల్‌ఎఫ్ చైర్మన్ నల్లసూర్యప్రకాష్ చెప్పారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సూర్యప్రకాష్ మాట్లాడుతూ..... ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడి 9సంవత్సరాలు కావస్తున్నా నేటికీ 93 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ పేదలకు ఆర్థిక రాజకీయ న్యాయం జరగలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ పార్టీలు అణగారిన వర్గాలకు ఎలాంటి ప్రణాళిక బద్ధమైన విధానాన్ని రూపొందించలేదన్నారు. బీఎల్‌ఎఫ్ కన్వీనర్ దండి వెంకట్, గాదగోని రవి, కె. పర్వతాలు పాల్గొన్నారు.

నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారు

ముషీరాబాద్: ఉద్యమాల ద్వారా అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ పార్టీ నిరసన తెలిపే ప్రజా స్వామిక హక్కును కూడా కాలరాస్తుందని టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి జీఎన్ కేశవ్ విమర్శించారు. సర్పంచులకు చెక్‌పవర్ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు వద్ద సర్పంచులు చేపట్టిన ధర్నాకు మద్దతుగా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఇందిరాపార్కుకు బయల్దేరిన కాంగ్రెస్ నేతలను గోల్కొండ చౌరస్తాలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.... టీఆర్‌ఎస్ పార్టీ గత 8ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ సురేష్ కుమార్, కన్నా డానియల్, ఎస్.అంజిరెడ్డి, గుర్రం శంకర్, రమేష్, రాజ్‌కుమార్, లింగంగుప్తా, శీలం సత్యనారాయణ, రామకృష్ణ, రావుల శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, రామ్మోహన్, ప్రసాద్, శేషగిరిరావు, అంజత్ తదితరులు పాల్గొన్నారు.

నగేష్ ముదిరాజ్ గృహనిర్బందం

సర్పంచ్‌లకు చెక్‌పవర్ ఇవ్వాలని ఇందిరాపార్కు వద్ద ఆందోళన చేపట్టిన సర్పంచ్‌లకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో ముషీరాబాద్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్‌ను రాంనగర్‌లోని ఆయన నివాసం నుంచి బయటకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఉదయం ముషీరాబాద్ పోలీసు లు ఇంటి వద్దనే కాపుకాసి గృహనిర్బంధం చేశారు.



గోల్కొండ చౌరస్తాలో సర్పంచ్‌లకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: టీఎస్ఎస్‌పీడీసీఎల్ 11 కెవి అజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం పలు ప్రాంతాలలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు బతుకమ్మ కుంట, ఏటీఐ, లైఫ్ హాస్పిటల్, డిడి కాలనీ తదితర ప్రాంతాలలో 9.30 నుంచి 11.30 వరకు, సాయిబాబా టెంపుల్ ఫీడర్ పరిధిలో ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీ, అజామ్ హౌస్, హోటల్‌మేనేజ్‌మెంట్ 11.30 నుంచి 1.30 వరకు, సీఈ కాలనీ ఫీడర్ పరిధిలో శారదానగర్, సాయిబాబానగర్, ఈసేవా, బాగ్‌అంబర్‌పేట 2.30 నుంచి 4.30 వరకు, అయ్యప్ప ఫీడర్ పరిధిలో సాయిదత్తా నర్సింగ్ హోం, టెలిఫోన్ ఎక్స్ చేంజ్, మల్లికార్జున్‌నగర్, ఎరుకల బస్తీ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నూతన సంవత్సరం కేలెండర్ ఆవిష్కరణ



చిక్కడపల్లి: ఆదర్శ కిరణం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత వంగాల బాలరాజ్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు, గౌడ హాస్టల్ అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన



రాంనగర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళి

ముషీరాబాద్: మామిళ్ల శ్రీనివాస్ గురుస్వామి స్మారకార్ధం రుద్రశ్రీ శ్రీఅయ్యప్ప సేవా సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రాంనగర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శశాంక్ మాట్లాడుతూ... మామిళ్ల శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతియేట జనవరి 1న శ్రీఅయ్యప్పస్వామి రథయాత్ర రాంనగర్ నుంచి బాగ్‌అంబర్‌పేటలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వరకు నిర్వహించే వారని అన్నారు. ఆయన సేవలను స్మరిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్య



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్య, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

కవాడిగూడ: ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, పైరవీలతో కాదని.. ఉపాధ్యాయులు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్య పిలుపునిచ్చారు. సోమవారం దోమలగూడ టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో కలిసి నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో త్యాగాలతో బలమైన ఉపాధ్యాయ ఉద్యమం నిర్మితమైందని ఆ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించడానికి యుటీఎఫ్ డైరీఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరంలోనైనా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె. జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, కార్యదర్శులు గాలయ్య, శారద, ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరిక

కవాడిగూడ: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సమక్షంలో కవాడిగూడ డివిజన్‌కు చెందిన కోదండరెడ్డి నగర్, ఇతర ప్రాంత వాసులు బీఎస్పీ నేతలు సిరిపల్లి శంకర్, నరేష్, బీజేపీ నేత జగదీశ్వర్ ఆధ్వర్యంలో పలువురు సోమవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ముఠాగోపాల్ పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న నేపథ్యంలో ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో జగదీష్, మల్లేష్, దేవేందర్, లావణ్య, రేణుక, జానకి తదితరులు ఉన్నారు.



బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న బీఎస్పీ, బీజేపీ నేతలు

ప్రకృతిని కాపాడుకోవాలి

కవాడిగూడ: ప్రకృతిని కాపాడుకునేందుకు కృషిచేయాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు అన్నారు. ఆదివారం ట్యాంక్‌బండ్ మారియట్ హోటల్ మూసే ఆర్ట్ గ్యాలరీలో ఆకుపచ్చ పుడమి - సుస్థిరమైన చిత్రలేఖనం అంశంపైన చిత్రకారుడు హరి కాన్వాసుపైన చిత్రీకరించిన చిత్రాల ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రకృతి బాగుంటేనే ప్రజలు బాగుంటారన్నారు. ప్రముఖ సినీ హీరో సుమన్ మాట్లాడుతూ.... చిత్రలేఖనం అద్భుతమైన వరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ఖజకిస్తాన్ ప్రతినిధి నవాబ్ మీర్ నాసర్ అలీఖాన్

బాలిక అదృశ్యం



శిరీష అలియాస్ రేణుక

ముషీరాబాద్: ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అమన్ వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెయిన్‌బో హోం నుంచి ఓ బాలిక అదృశ్యమైంది. ఎస్సై సురేందర్ తెలిపిన మేరకు.. కాచిగూడ నింబోలిఅడ్డ అనాథాశ్రమం నుంచి గత నెల 27న మహబూబ్ నగర్ జిల్లా బారంపల్లికి చెందిన టి.శిరీష అలియాస్ రేణుక (13) రెయిన్‌బో హోంలో చేరింది. సోమవారం సాయంత్రం వెనుకగేటు నుంచి తప్పించుకుపోయింది. దీంతో రెయిన్‌బో హోం ఇన్‌చార్జి ఎం సదాలక్ష్మి ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వేలాది ఉద్యోగాల పోస్టుల భర్తీకి చర్యలు

చిక్కడపల్లి: రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 25 నోటిఫికేషన్‌లను విడుదల చేసి వేలాది పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ ఆయాచితం శ్రీధర్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చిక్కడపల్లిలోని నగర కేంద్రగ్రంథాలయంలో సోమవారం డాక్టర్ శ్రీధర్‌ను నగర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి, కార్యదర్శి పొట్లూరి పద్మజ తదితర ఉద్యోగుల ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పరీక్షల విధివిధానాల అవగాహనా సదస్సు జరుగుతోందన్నారు. సదస్సుల్లో ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్‌వన్ అధికారులు హాజరై తగిన సూచనలు, సలహాలు అందజేస్తారన్నారు.